# తపస్వి - క్రీడా/సినిమా

తెలుగు దినపత్రిక

2026 సెప్టెంబర్ 1, మంగళవారం ( టీ మీడియా అనుబంధం ) TELUGU DAILY




## మంధాన కెరీర్‌లో మరో మైలురాయి..

### అత్యధిక పరుగులతో రెండో ర్యాంక్..!

- అంతర్జాతీయ క్రికెట్‌లో భారత ఓపెనర్ స్మృతి మంధాన  రికార్డుల మోత మోగుతోంది. మూడు ఫార్మెట్లలో కలిపి మూడొందలకు పైగా మ్యాచ్‌లు ఆడిన మంధాన.. అత్యధిక పరుగుల జాబితాలో రెండో ర్యాంక్ సాధించింది.
- మహిళల ఆసియాకప్ తొలి మ్యాచ్‌లో థాయ్‌లాండ్‌పై 19 పరుగులు చేసిన ఈ లెఫ్ట్ హ్యాండర్ న్యూజిలాండ్ దిగ్గజం సుజీ బేట్స్‌ను దాటేసింది.
- అంతర్జాతీయంగా మహిళల క్రికెట్‌లో 10,756 రన్స్‌తో మంధాన రెండో స్థానంలో నిలిచింది.

## అమెరికా దిగ్గజానికి బిగ్ షాక్..

### సింగిల్స్‌లో వరసగా 15వ ఓటమి..!



- టెన్నిస్ లెజెండ్ వీనస్ విలియమ్స్ మరోసారి తొలి రౌండ్‌లోనే వెనుదిరిగింది.
- ఇటీవలే సిన్సినాటి ఓపెన్‌లో సోదరి సెరీనా విలియమ్స్‌తో కలిసి డబుల్స్ తొలి మ్యాచ్‌లోనే కంగుతిన్న వీనస్.. ఈసారి యూఎస్ ఓపెన్‌లోనూ ఓటమి పాలైంది.
- అమెరికాకే చెందిన సోఫియా కెనన్  చేతిలో వరస సెట్లలో మట్టికరిరిచింది వెటరన్.
- దాంతో.. గ్రాండ్‌స్లామ్ టోర్నీలో 26వ మ్యాచ్‌తో రికార్డు నిలకొల్పిన తన అద్భుతం చేయలేకపోయింది.
- ఫలితంగా.. సింగిల్స్‌లో వరసగా 15వ పరాజయం మూటకట్టుకుంది అమెరికా దిగ్గజం.



## ఆ ఒక్క తప్పుతో చేజారిన సెంచరీ..!

దిలీప్ ట్రోఫీ 2026 మొదటి సెమీఫైనల్‌లో ఈస్ట్ జోన్ యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ 92 పరుగుల వద్ద అవుటయ్యాడు.

- సెంట్రల్ జోన్‌పై 7 ఫోర్లు, 7 సిక్సర్లతో విరుచుకుపడి రికార్డు హాఫ్ సెంచరీ బాధిన ఈ కుర్రాడు, మరో సిక్సర్ కొట్టే క్రమంలో సెంచరీకి ముందే వెనుతిరిగాడు.
- బెంగళూరు వేదికగా జరుగుతున్న ఈ పోరులో ఈస్ట్ జోన్ తరపున బరిలోకి దిగిన వైభవ్ సూర్యవంశీ ఆరంభం నుంచే సెంట్రల్ జోన్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు.
- కట్ షాట్లు, హుక్స్, కవర్ డ్రైవ్‌లతో మైదానం నలుమూలలా పరుగుల వరద పారించాడు.
- కేవలం 42 బంతుల్లోనే ఒక భారీ సిక్సర్‌తో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకుని, దిలీప్ ట్రోఫీ చరిత్రలోనే హాఫ్ సెంచరీ సాధించిన అత్యంత పిన్న వయస్కుడిగా సరికొత్త చరిత్ర సృష్టించాడు.

## 'మీర్జాపూర్ ది మూవీ' సెన్సార్ కంప్లీట్



- పాపులర్ వెబ్ సిరీస్ మీర్జాపూర్ సెప్టెంబర్ 4న సినిమాగా ఆడియన్స్ ముందుకు రానుంది.
- దీంతో మేకర్స్ పోస్ట్ ప్రొడక్షన్ పనులు చకచకా కంప్లీట్ చేస్తున్నారు.
- ఈక్రమంలోనే సెన్సార్ కూడా పూర్తైనట్లు తెలుస్తోంది.
- ఇందులో వైలెన్స్, యాక్షన్ ఎక్కువగా ఉండడం వల్ల మొదటనుంచి అందరూ భావించినట్లే ఈ సినిమాకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ అధికారులు 'ఎ' సర్టిఫికెట్ జారీ చేసారు.
- రన్ టైమ్ 3 గంటల 17 నిమిషాలు  ఉన్నట్టు సమాచారం.
- అయితే ఇక్కడే ఓ విషయం అందర్నీ ఆశ్చర్యపర్చుస్తుంది.



## ఒక్క కథ కూడా ఎక్జయిటింగ్‌గా అనిపించలేదు..

- టాలీవుడ్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా సమర్పణలో వస్తున్న యువఫుల్ ఎంటర్‌టైనర్ రోమాంచకం.
- భద్రకాళీ పిక్చర్స్ బ్యానర్‌పై ప్రణయ్ రెడ్డి వంగా నిర్మిస్తున్నారు.
- వేణుగోపాల్ రెడ్డి డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాలో అనంతిక సనిల్ కుమార్, సుమంత్ ప్రభాస్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు.
- ఈ మూవీ గురువారం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.
- ఈ సందర్భంగా అనంతిక సనిల్ కుమార్ ఆసక్తికర విషయాలు షేర్ చేసుకుంది.

